క్లుప్తంగా

ప్రారంభానికి సిద్ధంగా సెల్‌టవర్



అరకులోయ రూరల్: మండలంలో మారుమూల బస్కి పంచాయతీ పరిధిలో ఉన్న బొండగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన బీఎస్‌ఎన్‌ఎల్ సెల్‌టవర్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. సెల్ సేవలు అందుబాటులో రానుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సెల్ సిగ్నల్ కోసం సుమారు పది కిలోమీటర్ల దూరంగా ఉన్న మండల కేంద్రానికి వెళ్లాల్సివచ్చేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చొరవతో శివారు గ్రామాల్లో సైతం టవర్లు ఏర్పాటుతో సేవలు విస్తరించడం అభినందనీయమన్నారు.

ముర్లవానిపాలెంలో ఆయుష్మాన్ హెల్త్ మేళా



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

రాజవొమ్మంగి: మండలంలోని ముర్లవానిపాలెంలో శనివారం ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా జరిగింది. స్థానిక గిరిజనులకు బీపీ, సుగర్ పరీక్షలు చేసి వైద్య సలహాలు, మందులు ఇచ్చారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. పోషకాహారం ఆవశ్యకతను వివరించారు. సీహెచ్‌ఓ రామారావు, ఏఎన్‌ఎంలు భవాని, మహేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య, వలంటీర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

చింతపల్లిరూరల్: మండలంలోని గొందిపాకల జేఏసీ శిబిరంలో సుమారు 330 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్‌జెడీ చిన్నయిదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఆమె సందర్శించారుజ సీడీపీవో రమణి, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శి పూర్ణచంద్రరావు, తహసీల్దార్ లచ్చపాత్రుడు, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ మోహన్‌రావు పాల్గొన్నారు.


గ్రామసభలతో సమస్యల పరిష్కారం



గ్రామసభను నిర్వహిస్తున్న సర్పంచ్, నేతలు

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో శనివారం సర్పంచ్ కొర్రా సుభద్ర అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఉపయోగపడతాయన్నారు. గ్రామసభల్లో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని సంబంధిత అధికారులకు పంపిస్తామన్నారు. దీనిలో కో-ఆప్షన్ సభ్యుడు దావీద్, ఉపసర్పంచ్ రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అరుణ్‌కుమార్, డీడీవో శ్రీను, రెండో కార్యదర్శి బాబూజీ, కార్యదర్శి సూరిపడాల్ పాల్గొన్నారు.

బోరు పనులు ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

గూడెంకొత్తవీధి: దామనాపల్లి పంచాయతీ లింగవరంలో ఎంపీ నిధులతో ఏర్పాటుచేస్తున్న బోరు పనులకు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కె.రామకృష్ణ శనివారం భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల సంక్షేమ పథకాలు వేగంగా ప్రజలకు అందుతున్నాయన్నారు. అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇక్కడ తాగునీటి సమస్యను అరకు ఎంపీ మాధవి దృష్టికి తీసుకెళ్లగానే నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీటీసీ కొర్రా భీమారావు, వార్డు సభ్యురాలు సావిత్రి, ఆర్‌డబ్ల్యూఎస్ టెక్నికల్ అసిస్టెంట్ అశోక్, నేతలు నాగరాజు పాల్గొన్నారు.



జి.మాడుగులలో జగనన్న ఆరోగ్య కార్డును అందజేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



అల్లంపుట్టులో జెడ్పీటీసీ మత్స్యలింగం, చిత్రంలో ఎంపీడీవో తదితరులు



ములకనపల్లిలో వైద్య శిబిరానికి విచ్చేసిన గ్రామస్తులు



వై.రామవరంలో శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



చినరమణయ్యపేటలో మాట్లాడుతున్న అధికారులు, నాయకులు

జగనన్న ధ్యేయం ఆరోగ్యాంధ్రప్రదేశ్

- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన
- వైద్య శిబిరాలకు తరలివచ్చిన గిరిజనులు

జి.మాడుగుల: మండలంలోని సాడెక్‌కాలనీలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో డాక్టర్లు శశికాంత్, రవిచంద్రశేఖర్, విష్ణుష్, హిమాని తదితరులు సుమారు 470 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్ ఆకట్టుకుంది. వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, సర్పంచ్‌లు కె.రాంబాబు, ఎస్.రామకృష్ణ, ఎస్.కొండబాబు, ఎంపీటీసీ చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు, నాయకులు మత్స్యకొండబాబు, వెంకటేష్, మత్స్యరాజు, సాయి, గంగరాజు, జిల్లా పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రామకృష్ణ, అంద్రయ్య, తహసీల్దార్ అప్పలస్వామి, సీడీపీవో సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: సిర్గం పంచాయతీలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష (జేఏఎస్) శిబిరంలో 272 మందికి డాక్టర్ వినీల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. మందులు అందజేశారు. సర్పంచ్ కాంతమ్మ, ఎంపీడీవో నగేష్, డాక్టర్లు కిరణ్మయి, వర్షిక, ప్రెస్లి, నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: తడిగిరి పంచాయతీ అల్లంపుట్టులో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 401 మందికి వైద్య పరీక్షలు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, డాక్టర్ గాయత్రి, ఎంపీడీవో వెంకటరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు భీమలింగేశ్వరరావు, వైద్యాధికారులు దేవిప్రసాద్, శివమణి, ప్రశాంత్, నాయకులు మత్స్యలింగం, హెచ్ఎం వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: చీడిపాలెంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 201 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారులు రవీంద్ర, సుజి, ఎంపీపీ జి.వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు ఎస్.చంద్రుడు, నాగేశ్వరరావు, కె.మురళీకృష్ణ, ఉప సర్పంచ్ రమాదేవి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేష్ రాజు, 104 అంబులెన్స్ డీఈఓ మాడా శ్రీనివాస్, కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలోని పిడతమామిడి వైద్యాధికారి సాయిరతన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 469 మందికి వైద్య పరీక్షలు చేశారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ, వైస్ ఎంపీపీ రామతులసి, సర్పంచ్ కుంజం లక్ష్మి, డీసీసీఈ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ తిరుపతిరావు పర్యవేక్షించారు. డాక్టర్లు కృష్ణ సందీప్,రాగశ్రీ వైద్య సేవలందించారు.

ఎటపాక: గుండాల గ్రామంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీటిసి వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు సీతాలక్ష్మి, ఆదినారాయణ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పుల్లయ్య, ఉపసర్పంచ్ శశికుమార్ పాల్గొన్నారు.

వీఆర్ పురం: ములకనపల్లిలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 315 మందికి వైద్యపరీక్షలు చేశారు. ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్‌లు జయ, మారయ్య, ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవీ, వైద్యాధికారులు వంశీ, ఝాన్సీ, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, అడ్మిస్ట్రేటీవ్ ఆఫీసర్ ఎం.రత్నకుమారి,ఈవోపీఆర్‌డీ పి.వెంకటేశ్వర్లు, నాయకులు రాజు, రాము, తమ్మయ్య, దూలయ్య, వీరయ్య పాల్గొన్నారు

వై.రామవరం: పనసలపాలెంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 361 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, వైద్యాధికారి నరేంద్ర, సర్పంచ్ నరసింహమూర్తి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ శివకుమార్, వైద్యాధికారి దినేష్, హెచ్ఎం అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: చినరమణయ్యపేటలో శనివారం నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ కుంజం మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు సత్యవేణి, ఎంపీడీఓ రత్నకుమారి, తహసీల్దార్ సత్యనారాయణ, వైద్యాధికారులు డేవిడ్,నాగార్జున, ఫాతీమ, నాయకుడు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: డి.రామవరంలో శనివారం జరిగిన శిబిరంలో 501 మందికి వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్లు జి.కీర్తివర్మ, లలితప్రియ, స్పందన, నాగప్రత్యూష, జెసిఎస్ మండల కన్వీనర్ మోహన్, సర్పంచ్ అచ్చియ్యమ్మ,ఎంపీటీసీ విశ్వకుమారి తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: కొండ్రాజుపేట జేఏఎస్‌లో 225 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు తెలిపారు. సర్పంచ్ లక్ష్మి, ఎంపీపీ రంగమ్మ, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ మరియాదాస్, డాక్టర్ సునీల్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, వీఆర్‌ఓ ధర్మరాజ పాల్గొన్నారు.



రోగుల వివరాలు నమోదు చేస్తున్న వైద్యులు



చీడిపాలెంలో వైద్య శిబిరం



మొల్లేరులో శిబిరానికి వచ్చిన గ్రామస్తులు



గుండాల వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



డి.రామవరంలో వైద్య పరీక్షల నిర్ధారణ పత్రాలు అందిస్తున్న జేసీఎస్ కన్వీనర్ మోహన్ తదితరులు



కొండ్రాజ్‌పేటలోని జేఏఎస్ శిబిరంలో వైద్యులు, అధికారులు, సిబ్బంది

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



నందిపుట్టులో ఎమ్మెల్యే పాల్గుణను స్వాగతం పలుకుతున్న గిరిజనులు,చిత్రంలో ఎంపీపీ రాజుబాబు

అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని దుర్గం పంచాయతీ అల్లంపుట్టు, దారేగడ్డ, నందిపుట్టు, సిమిడివలస, సరసుపాడు తదితర గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 380 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ మన్యంలోని శివారు గ్రామాల్లోనూ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు.

ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, సింహాచలం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.కొండలరావు, సర్పంచ్ రవణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మీనా, నాయకులు వెంకట్, లక్ష్మయ్య, సుబ్బారావు, వెంకటరావు, రాజరావు, కొండబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు



తీవ్రంగా గాయపడిన నూకరాజు



స్వల్పంగా గాయపడ్డ విద్యార్థి రాజమౌళి

ఒకరి పరిస్థితి విషమం

చింతపల్లి : కొలపరి ప్రధాన రహదారిలో శనివారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు గిరిజనులు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రాథమిక చికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. గూడెంకొత్తవీధి మండలం వీరంవరంకు చెందిన పాంగి నూకరాజు(25), స్థానిక బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కంకిపాటి రాజమౌళి (14) లోతుగెడ్డ జంక్షన్ వైపు నుంచి వ్యాన్‌లో చింతపల్లి వస్తుండగా చింతపల్లి వైపు నుంచి మైదాన ప్రాంతానికి వెళుతున్న ఆరు చక్రాల లారీ కొలపరి వద్ద ఎదురుపడి ఢీకొన్నాయి. సంఘటనలో నూకరాజు కుడికాలు నుజ్జు నుజ్జు కాగా, రాజమౌళికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలంలో ద్విచక్ర వాహనంలో చింతపల్లి వస్తున్న గడపరాయికి చెందిన గెమ్మెలి బుల్లిబాబు(28) ప్రమాదానికి గురి కావడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చింతపల్లి వంద పడకల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థి

పెదబయలు: స్థానిక ఏపీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పి.చంటిబాబు ఇటీవల అరకులోయలో జరిగిన జిల్లా స్థాయి అండర్-14 400 మీటర్లు పరుగు పందెంలో గెలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ ఎస్.శంకర్‌రావు తెలిపారు. పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా, ఒక్కరు అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి చంటిబాబుకు అభినందనలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ పి.చిట్టిబాబు, పీడీ గిరివర ప్రసాద్, పీఈటీ రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థి చంటిబాబును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శంకర్‌రావు, సిబ్బంది

సక్రమంగా సరకులు పంపిణీ చేయాలి

కొయ్యూరు: మండల కేంద్రంలో తహసీల్దార్ తిరుమలరావు అధ్యక్షతన ఆహార-నాణ్యత ప్రమాణాలు అంశంపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, కాంట్రాక్టర్లుతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు పంపిణీ చేయాలని సూచించారు.ఆహార పదార్థాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. బియ్యం సరఫరాలో ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిష్కరిస్తామన్నారు. బియ్యం పంపిణీకి సంబంధించి పలు సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరుగుతుందని పలువురు చెప్పారు. ఆయన స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, ఎంఈవో ఎల్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ

దేవీపట్నం: ఇందుకురు పంచాయతీ ఎం.రావిలంకలో శనివారం నిర్వహించిన శాశ్వత భూరక్ష గ్రామసభలో తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులందరూ శాశ్వత భూ హక్కు, భూ రక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమగ్ర సర్వే అనంతరం రైతులందరికీ నోటీసులు అందించామని చెప్పారు. సర్వే నెంబర్లు, విస్తీర్ణంలో లోపాలుంటే ఆయా రైతులు గ్రామసభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. వివాదాస్పద భూములకు సంబంధించి ఇరుపక్షాలకు సమాచారాన్ని అందించి. చట్టపరంగా న్యాయం చేస్తామన్నారు. సర్పంచ్ లక్ష్మణ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వే బాబూరావు, వీఆర్‌ఓ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

గంజాయి అనర్థాలపై అవగాహన

మోతుగూడెం: ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా , చింతూరు ఇన్‌చార్జి ఏఎస్పీ మహేశ్వర రెడ్డి, చింతూరు సీఐ శ్రీ అప్పలనాయుడుల ఆదేశాల మేరకు డొంకరాయి ఎస్ఐ శివ కుమార్, స్టేషన్ సిబ్బంది మెట్టగుడెంలో శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా చట్టరీత్యా నేరమన్నారు. గంజాయికి బదులుగా ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు.బాల్య వివాహాలు జరగకుండా చూడాలని స్థానికులు సూచించారు. హెడ్ కానిస్టేబుళ్ల కళ్యాణ్, కానిస్టేబుళ్ల శ్రీను, పోసయ్యా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ శివకుమార్

ట్రాక్టర్ బోల్తా: త్రుటిలో తప్పిన ప్రమాదం

రాజవొమ్మంగి: మండలంలోని తాళ్లపాలెం గ్రామ సమీపాన అటవీశాఖకు చెందిన యూకలిప్టస్ వనాల్లో దుక్కు పనులు చేస్తున్న ట్రాక్టర్ పెద్ద గోతిలో బోల్తా పడింది. డ్రైవర్ ట్రాక్టర్ క్రింద ఉండిపోయి కేకలు వేయడంతో అక్కడకు సమీపంలో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు హుటాహుటిన వెళ్లి అతనిని కాపాడారు. స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్‌కు భుజం, కాలుపై బలమైన గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. డ్రైవర్ ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడటంతో ఊపిరి పీల్చుకొన్నారు. పట్టణప్రాంతం నుంచి ఇక్కడకు దుక్కులు దున్నే పనుల కోసం రావడంతో ట్రాక్టర్ డ్రైవర్ తదితర పూర్తి వివరాలు తెలియరాలేదు.



లోయలో బోల్తా పడిన ట్రాక్టర్ దృశ్యం

కలప స్వాధీనం

అడ్డతీగల: మండలంలోని పాపంపేట వద్ద మైదాన ప్రాంతానికి రవాణా అవుతున్న మారుజాతి కలపతో పాటు వ్యాన్‌ని అటవీ అధికారులు పట్టుకున్నారు. పింజరికొండ అటవీ ప్రాంతం నుంచి లోలుగ రకానికి చెందిన మారుజాతి కలపను మైదాన ప్రాంతానికి వ్యాన్‌లలో రవాణా చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు అడ్డతీగల అటవీ రేంజ్ అధికారులు శుక్రవారం అర్ధరాత్రి దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న కలప విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని తెలిపారు. వ్యాన్‌తో పాటు కలపను అడ్డతీగల అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు.



స్వాధీనం చేసుకున్న వ్యాన్ కలప

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

కొయ్యూరు: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎస్‌కె హరూన్ శనివారం ప్రకటనలో తెలిపారు. చరిత్ర, రాజనీతిశాస్త్రం, గ్రంథాలయ అధికారి, ఫిజికల్ డైరెక్టర్(పీడీ), వాణిజ్య శాస్త్రం సబ్జెక్టులలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులుగా పేర్కొన్నారు. ఈనెల 11లోగా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. నెట్, స్లెట్, ఎంఫిల్, పీహెచ్‌డీ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. గడువులోగా దరఖాస్తులు పంపాలని, తరువాత వచ్చిన వాటిని తిరస్కరిస్తామన్నారు.

సమస్య పరిష్కారంపై హర్షం

గంగవరం: ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంపై మండల యూటీఎఫ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాజవొమ్మంగి మండలం లాగరాయి జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులకు సాంకేతిక కారణాల వల్ల జీతాల నిలుపుదలతో ఇబ్బందులు పడతున్నారని, విషయాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో బకాయి జీతాలు మంజూరైనట్లు చెప్పారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం



ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

గంగవరం: మండలంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర శనివారం ప్రారంభమైంది. పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మికతతో ప్రశాంతత చేకూరుతుందన్నారు. హైందవ ధర్మాన్ని పాటించాలన్నారు. వీహెచ్‌పీ ప్రతినిధులు కుమార్‌రావు, నాగేశ్వరరావు, శేషాచార్యులు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం కలుగుతుందన్నారు. రామకృష్ణ ప్రసాద్, సన్నీ బాబు ఈశ్వరెడ్డి, చిన్నాలరావు, శ్రీను పాల్గొన్నారు.